అగ్నిధార

# కల్వకుర్తి బాలోత్సవం 2వ పిల్లల జాతర ఘనంగా ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ మల్లు రవి**
**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి బాలోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ పిల్లల జాతర గురువారం నాడు విద్యార్థుల సందడి మధ్య ఘనంగా జరిగింది. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు 3,000 మంది చిన్నారులు ఈ విద్యాసాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కల్వకుర్తి బాలోత్సవం విద్యార్థుల్లో విద్యా ప్రతిభను, సాంస్కృతిక విలువలను వెలికితీస్తూ, శాస్త్రీయ దృక్పథం, మానవీయ విలువలను పెంపొందించే వేదికగా నిలుస్తోంది అని అన్నారు. నేటి పరిస్థితుల్లో యువత చెడు అలవాట్ల వైపు దారి మంచితనాన్ని పెంపొందించడంలో సహాయపడతాయని చెప్పారు. సామాజిక దుష్ప్రవర్తనల్ని నమ్మకుండా, శాస్త్రాన్ని నమ్మే విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో బాలోత్సవం కీలక భూమిక వహిస్తోంది అని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది అని తెలిపారు.ప్రజల కవి, ప్రముఖ గాయకుడు జయరాజు తన ప్రసిద్ధ గీతం వానమ్మా వానమ్మా తో కార్యక్రమాన్ని అలరించి, కులంమతం లేని సమాజం నిర్మించేది విద్య మాత్రమే అని అన్నారు.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కూడా ఈ కార్యక్రమానికి హాజరై, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశంలో విద్య, ఆరోగ్య రంగాలకు ఎప్పటినుంచీ కాంగ్రెస్ పార్టీనే అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు .రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ఠాకూర్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ, వరుసగా రెండోసారి బాలోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న పదవీవిరమణ పొందిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల కృషి ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమ విజయం వారి అంకితభావం ఫలితమని అభినందించారు.కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ, ఈరోజు పిల్లలు రేపటి పౌరులు, దేశ నిర్మాతలు అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చరకొండ వెంకటేశ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సమతుల్యం చేస్తున్నారని తెలిపారు. బాలోత్సవాన్ని పరిశీలించి, విద్యార్థుల ప్రతిభను అభినందించారు.ఈ కార్యక్రమానికి బృంగి ఆనంద్ కుమార్ ఉద్యోగుల వాయిస్ పత్రిక ఎడిటర్ కె.వి సిటియు కల్వకుర్తి జనరల్ సెక్రటరీ పర్వతాలు, సిటియు ఇన్‌ఛార్జి బి. అంజనేయులు, జేవివి జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ తదితరులు హాజరయ్యారు.కార్యక్రమ నిర్వహణను జిల్లా బాలోత్సవం కమిటీ సభ్యులు టీ. కిషోర్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఏ.పి. మల్లయ్య, జిల్లా కన్వీనర్ టీ. చెన్నయ్య, వెంకటేశ్వర్లు తదితరులు సమన్వయం చేశారు.కల్వకుర్తి బాలోత్సవం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ విద్యా సాంస్కృతిక ఉత్సవానికి దాదాపు 3,000 మంది విద్యార్థుల హాజరు ఈ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా మార్చిందని నిర్వాహకులు తెలిపారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం





**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రలను మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తో కలిసి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ రైతులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు రైతులు పండించిన పంటను పరిశీలించి, కొనుగోలు కేంద్రాల సదుపాయాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్షించారు. ఎమ్మెల్యే స్థానిక రైతులతో ముచ్చటించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవాలిసిన జాగ్రత్తలను సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలి. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదు, అని కఠిన హెచ్చరిక జారీ చేశారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు,తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయి. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం, అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా, శ్యామ్ సుందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి కృష్ణ,మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, డేవిడ్, మాజీ సర్పంచ్ శ్రీశైలం,యువజన కాంగ్రెస్ నాయకులు ఇమాన్ బాబా,కాకి శివ, ప్రవీణ్ రెడ్డి, రాజేందర్ నాయక్,తదితరులు వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు, ప్రతినిధులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాభై లక్షల రూపాయలతో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రం మంజూరు

**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పడకల్ గ్రామ గోదాంలోకి భారీగా చేరడం తో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రైతుల ఆవేదన చూసి వెంటనే కొత్త భవనం మరియు కళ్ళం కోసం 50,00000 యాభై లక్షలు రూపాయలతో మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏం ఎల్ సి ఉన్నప్పుడు కొత్త భవనానికి నాంది పలుకడం జరిగింది కానీ కొన్ని అనివార్య కారణాల ద్వారా వాయిదా పడింది అన్నారు. అడిగినా వెంటనే కొత్త భవనం మరియు ధాన్యం అరబెట్టడానికి 50,00000 యాభై లక్షలు రూపాయలతో మంజూరు చేయడం జరిగింది. ఈ విషయం పట్ల సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి రైతులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమానగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, పడకల్ డిప్యూటీ సర్పంచ్ జెల్లెల్ల శ్రీశైలం, దేవుని పడకల్ తాజామాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, తాజా మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, రవి కుమార్, రబ్బాని, తదితరులు పాల్గొనడం జరిగింది.


## విద్యార్థుల సహజ సామర్థ్యాలను గుర్తించి బోధన చెయ్యాలి



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమన్పూర్ మండల సంస్థల కాంప్లెక్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాధినేని ప్రియాంక టీచర్లను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమం లో భాగంగా జరిగిన ఈ సమావేశంలో ఆమె ముఖ్య సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల సహజ సమర్థ్యాలను గుర్తించి, వాటిని మరింతగా పెంపొందించేలా బోధన విధానాలు అవలంబించాలని సూచించారు.అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి వ్యక్తిగత ప్రతిభను వెలికితీయే విధంగా పాఠశాలలో అనుకూల విద్యా వాతావరణం సృష్టించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో గురువులు చూపే కృషి సమాజ అభివృద్ధికి దారితీస్తుంది అని ఆమె అన్నారు.

## మారెడుమిల్లి రంపచౌడవరం ఎన్కౌంటర్లు బూటకం

**తీవ్ర విమర్శలతో మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ్ పేరుతో లేఖ**



**అగ్నిధార న్యూస్ ,(హైదరాబాద్):** గత వారం ఆంధ్రప్రదేశ్‌లోని మారెడుమిల్లి , రంప చౌడవరం అటవీ ప్రాంతాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లపై భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్రమైన ఆరోపణలు చేసింది. పార్టీ అధికార ప్రతినిధి 'అభయ్' పేరుతో విడుదలైన ప్రకటనలో, ఈ సంఘటనలు "నిరాయుధ నాయకులను అదుపులోకి తీసుకున్న తర్వాత చేసిన హత్యలు మాత్రమేనని" మావోయిస్టులు ప్రకటించారు. కేంద్ర కమిటీ సభ్యుడు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి మాడ్వి హిడ్మా, రీజినల్ కమిటీ సభ్యురాలు రాజే, ఏఓబీ రాష్ట్ర కమిటీ సభ్యుడు శంకర్,తో పాటు మరికొందరిని విజయవాడలో చికిత్స నిమిత్తం ఉన్న సమయంలో పట్టుకుని హత్య చేశాకే ఎన్‌కౌంటర్ కథను సృష్టించారని పార్టీ ఆరోపించింది. "మారెడుమిల్లి అటవుల్లో ఆరుగురు మావోయిస్టులు ఆయుధాలతో కాల్పులు జరిపారని చెప్పడం పూర్తిగా అబద్ధం. ఇదంతా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల మేరకు తయారుచేసిన కట్టుకథ" అని పేర్కొన్నారు.హిడ్మా మరణంపై భావోద్వేగ స్పందన మావోయిస్టు కేంద్ర కమిటీ, హిడ్మాను "భారత విప్లవోద్యమ చరిత్రలో చెరిగిపోని పాత్ర పోషించిన నాయకుడు"గా అభివర్ణించింది. ఆయన చిన్నతనం, పార్టీకి చేరిక, బెటాలియన్ కమాండర్‌గా, తరువాత కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగిన మాటలను విస్తృతంగా వివరించింది. "ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించి, పీఎల్జీజేను బలోపేతం చేసిన నాయకుడు హిడ్మా" అని పార్టీ పేర్కొంది.పోలీసుల వైపు నుండి ఈ ఆరోపణలపై ఇప్పటివరకు అధికారిక ప్రతిస్పందన వెలువడలేదు. అయితే, ఎన్‌కౌంటర్ జరిగిన రోజున విడుదలైన పోలీసు నివేదికల్లో, మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో అనివార్యంగా ప్రతిదాడి చేయాల్సి వచ్చిందని, సంఘటన స్థలం నుండి ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.నిరసన దినం పిలుపు ఈ హత్యలపై నిరసనగా నవంబర్ 23ను దేశవ్యాప్త నిరసన దినంగా పాటించాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, సామాజిక వర్గాలు "ఫాసిస్టు దమనకాండకు వ్యతిరేకంగా గళమెత్తాలని" కోరింది.

## సంతకాల సేకరణ విజయవంతం చేయాలి

**తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** నేడు నాగర్ కర్నూల్ జిల్లా లో కేంద్రంలో ఉదయం 10:30 నిమిషాలకు స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బీజేపీ పార్టీ ఓటు చోర్ సంతకాల సేకరణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లురవి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరుగుతుంది కావున ఈ సమావేశానికి వీరితోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,పాల్గొనాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## తర్నికల్ గ్రామంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**ప్రతి మత్స్య సహకార సంఘానికి ఉచిత చేప పిల్లలకు బదులుగా నగదు బదిలీ చేయాలి**
**డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్**



**అగ్ని ధార న్యూస్** (కల్వకుర్తి) నవంబర్ 21 ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవాలు సందర్భంగా సంబరాలు. కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ముదిరాజులే మత్స్యకారులు ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ గొడుగు భానుచందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మత్స్య సహకార సంఘానికి ఉచిత చేప పిల్లలు బదులుగా నగదు బదిలీ చేయాలి. 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్య సహకార సంఘం సభ్యునికి పెన్షన్ ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొండ్ల ఆంజనేయులు. కార్యదర్శి కావలి మల్లేష్. డైరెక్టర్ గారెల సత్యం. డైరెక్టర్ గొడుగు మల్లయ్య. గొడుగు కృష్ణ. అర్చన.అప్పిస పెంటయ్య. గొడుగు బాలస్వామి. కొండ్ల శ్రీనివాసులు. కొండ్ల జంగయ్య. కొండ్ల కృష్ణయ్య. గొడుగు రవికుమార్. కొండ్ల పాండు. కావలి సత్యనారాయణ. గారెల శ్రీకాంత్.గారెల రాజు. గొడుగు ఆదర్శ్. గారెల సంజీవ. కంపిల్ల పర్వతాలు. కంపిల్ల శ్రీను. ఆఫీస మల్లేష్.గొడుగు రాజు. గారెల అంజి. కావాలి భాను. హరీష్. గొడుగు శివమణి. తర్నికల్ గ్రామ సొసైటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సంబరాలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని దేవుని పడకల్ గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సంబరాల్లో భాగంగా భీష్ముని చిత్రపటానికి పూలమాలవేసి పూజించి కొబ్బరికాయ కొట్టి కేక్ ని కట్ చేయడం జరిగింది. గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్ అనంతరం గంగపుత్రులు కేక్ తినిపించుకొని ఘనంగా ప్రపంచ మత్యకారుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగినది అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ఎంతో ప్రమాదకరమైన వృత్తి అయినటువంటి చేపల వేట చేసే గంగపుత్రులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం, ప్రాథమిక పాఠశాల మాజీ విద్య కమిటీ చైర్మన్ (మాజీ వార్డు మెంబెర్, మరియు కారోబార్ అంబటి లక్ష్మయ్య గంగపుత్ర సంఘం అధ్యక్షులు అంబటి రమేష్ మాజీ అధ్యక్షులు అంబటి కృష్ణయ్య, అంబటి లింగయ్య, గంగపుత్ర సంఘం మెంబెర్స్, అంబటి రవి, కాడమోని సత్తయ్య,గుంటి లింగయ్య, అంబటి ఇస్తారీ, అంబటి కృష్ణయ్య, అంబటి అశోక్, అంబటి వెంకటయ్య, అంబటి జంగయ్య,అంబటి, శ్రీను, కాడమోని బాలరాజ్, కాడమోని సత్యనారాయణ, అంబటి రమేష్, అంబటి బిక్షపతి, అంబటి శ్రీను, అంబటి సాయిలు, అంబటిసత్తయ్య, కాడమోని ఆంజనేయులు, కాడమోని బాలయ్య, కాడమోని యాదయ్య, కాడమోని సత్తయ్య,మరియు గంగపుత్ర సంఘం సభ్యులు గంగపుత్ర సంఘం యూత్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఏఈఓ నీ నియమించాలని అగ్రికల్చర్ ఏవో సురేష్ కి వినతి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి ఏఈఓ లేక పండించిన పంటను ఆన్లైన్ చేయలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వర్షాలకు పండించిన పంటలు నీట మునిగిపోయి నష్టం కావడంతో పండించిన పంటలకు సరైన మద్దతు ధర లేక వివరాలు సేకరించే అధికారి అందుబాటు లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారు అని తర్నికల్ గ్రామస్తులు వాపోయారు. మాకు ఏఈఓ ను నియమించాలని కల్వకుర్తి అగ్రికల్చర్ ఏవో సురేష్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు తాళ్ల సురేష్ గౌడ్,సొమ్లు నాయక్, తోట వెంకటయ్య,గొడుగు బాలస్వామి చాకొండ రాములు, గోపి, వడ్డే యాదయ్య,వడ్డే అంజి,మల్లయ్య తదితరులు ఉన్నారు.

